**1960**
**ఫిబ్రవరి, 3**

**పెట్లాడ్ టర్కీ రెడ్ డై వర్క్స్ లిమిటెడ్**

*వర్సెస్*

**డైస్ అండ్ కెమికల్ వర్కర్స్ యూనియన్,**
**పెట్లాడ్ మరియు మరొకరు**

(పి.బి.గజేంద్రగడ్కర్, కె. సుబ్బారావు మరియు కె.సి.దాస్ గుప్తా జెజె)

***(నిర్వహణ మూలధనం (వర్కింగ్ క్యాపిటల్) – మిగులు నిధి (రిజర్వ్ ఫండ్ ) గా ఉపయోగించబడినది – రాబడి , ఏదైనా అందుబాటులో ఉంటే – ఆస్తి అప్పుల పట్టీ (బ్యాలెన్స్ షీట్) , అందుబాటులో ఉన్న మిగులు నిధిని వాస్తవంలో నిర్వహణ మూలధనానికి ఉపయోగించినట్లైతే.***

పారిశ్రామిక *ట్రిబ్యునల్* అందుబాటులో ఉన్న మిగులును నిర్ధారించే ప్రక్రియలో , తరుగుదల నిధిలో ఉన్న కొంత మొత్తంపై వడ్డీ కోసం అప్పీలుదారు యజమాని యొక్క క్లైమును నిరాకరించింది మరియు నిర్వహణ మూలధనం (వర్కింగ్ క్యాపిటల్) గా ఉపయోగించబడిందని ఆరోపించింది. ఈ క్లెయిము అనుమతించబడి , క్లెయిము చేసిన మొత్తాన్ని ముందుస్తు ఛార్జీగా తీసివేసినట్లైతే , మిగులు ఉండనందున ఉద్యోగులు ఎటువంటి బోనస్ కు అర్హులు కారు. తరుగుదల నిల్వను నిర్వహణ మూలధనం(వర్కింగ్ క్యాపిటల్) గా ఉపయోగించినప్పటికీ , ముందుస్తు ఛార్జీగా ఎంత మొత్తాన్ని తీసివేయాలో నిర్ణయించడంలో దానిపై ఎలాంటి రాబడి అనుమతించబడదని పారిశ్రామిక ట్రిబ్యునల్ అభిప్రాయపడింది. అప్పీలులో అప్పీలుదారు తరపు వాదనలను వినిపిస్తూ , పారిశ్రామిక ట్రిబ్యునల్ ముందు సమర్పించిన యజమాని కంపెనీ ఆస్తి అప్పుల పట్టీ (బ్యాలెన్స్ షీట్) మొత్తం తరుగుదల నిధిని నిర్వహణ మూలధనం(వర్కింగ్ క్యాపిటల్) తరుగుదల నిధిని నిర్వహణ మూలధనం (వర్కింగ్ క్యాపిటల్)గా ఉపయోగించినట్లుగా చూపింది.

నిర్ధారణ , పరిశీలనలో ఉన్న సంవత్సరంలో మిగులు నిధి (రిజర్వ్ ఫండ్) లోని ఏదయినా భాగాన్ని వాస్తవానికి నిర్వహణ మూలధనం (వర్కింగ్ క్యాపిటల్)గా ఉపయోగించినట్లైతే , అది సహేతుకమైన రాబడికి అర్హమైనదిగా పరిగణించబడాలి మరియు అందుబాటులో ఉన్న మిగులును నిర్ధారించడంలో ముందస్తు చార్జీగా తీసివేయబడిన మొత్తాన్ని నిర్ధారించాలి.

ఆస్తి అప్పుల పట్టీ (బ్యాలెన్స్ షీట్) ఏదైనా మిగులును నిర్వహణ మూలధనం (వర్కింగ్ క్యాపిటల్) గా ఉపయోగించాలనే వాస్తవాన్ని స్వయంగా నిరూపించలేదు మరియు మిగులును నిర్వహణ మూలధనంగా ఉపయోగించడం వంటి ముఖ్యమైన వాస్తవాన్ని యజమాని అఫిడవిట్ పై సాక్ష్యం ద్వారా లేదా ఇతర విధంగా అటువంటి సాక్ష్యం యొక్క కచ్చితత్వాన్ని సవాలు చేయడానికి కార్మికులకు అవకాశం ఇచ్చిన తర్వాత నిరూపించాలని చట్టం సూచిస్తుంది.

*మేనేజ్మెంట్ ఆఫ్ ట్రిచినోపోలీ మిల్స్ లిమిటెడ్ వెర్సెస్ నేషనల్ కాటన్ టెక్స్ టైల్ మిల్స్ వర్కర్స్ యూనియన్ సి.ఏ. నెం. 309/1957 మరియు ఖండెష్ స్పిన్నింగ్ అండ్ లివింగ్ మిల్స్ కంపెనీ లిమిటెడ్ వెర్సెస్ ది రాష్ట్రీయ గిర్ని కంగర్ సంఘ్, జల్గావ్ సి.ఏ. నెం. 257/1958 అనుసరించబడ్డాయి.*

*ఇండియన్ హ్యూమ్ పైప్ కంపెనీ లిమిటెడ్ వెర్సెస్ దేర్ వర్క్ మెన్ (1959) II ఎల్ఎల్ జే 357, వివరించబడింది.*

**సివిల్ అప్పీల్ అధికార పరిధి:** సివిల్ అప్పీలు నెం 258/1958.

**1957లో రిఫరెన్స్ (ఐ టి) నెం. 15/1957లో బొంబాయి లోని పారిశ్రామిక న్యాయస్థానం 1957 ఆగస్టు 17న వెలువరించిన అవార్డు నుండి ప్రత్యేక అనుమతి ద్వారా దాఖలైన అప్పీలు.**

అప్పీలుదారు తరపున ఐ ఎం. నానావతి , ఎస్. ఎన్. అండ్లీ , జే.బి.దాదాచాంజీ మరియు రామేశ్వర్ నాథ్.

మొదటి ప్రతివాది తరపున బి.కె.బి. నాయుడు మరియు ఐ .ఎన్. ష్రాఫ్.

మధ్యస్థ వాదులు 1 మరి యు 2 ల తరపున ఐ .ఎన్. ష్రాఫ్ 1960 ఫిబ్రవరి 3 న తీర్పు వ్రాసి వెలువరించిన గౌరవనీయ న్యాయమూర్తి దాస్ గుప్తా – ఈ అప్పీలులో , యజమాని , పెట్లాడ్ టర్కీ రెడ్డై వర్క్స్ లిమిటెడ్ పెట్లాడ్ , పారిశ్రామిక ట్రిబ్యునల్ వెలువరించిన అవార్డులో రూ.9 ,839/- (తొమ్మిదివేల ఎనిమిదివేల ముప్పై తొమ్మిది) ఒక నెల మూలవేతనానికి సమానం , అనుమతించకపోవడానికి సంబంధించిన ఖచ్చితత్వాన్ని గురించి , అందుబాటులో ఉన్న మిగులును నిర్ధారించే ప్రక్రియలో , తరుగుదల నిల్వలో ఉన్న రూ.2 ,27,000/-(రెండు లక్షల ఇరవై ఏడువేలు) పైన 4 % వడ్డీ నిర్వహణ మూలధనం (వర్కింగ్ క్యాపిటల్)గా అన్వయించబడింది. ఈ క్లెయిము అనుమతించబడి , క్లెయిము చేయబడిన మొత్తాన్ని ముందస్తు చార్జీగా తీసివేసినట్లైతే , ఉద్యోగులు ఎటువంటి బోనస్ కు అర్హులు కానందున మిగులు అన్నది మిగిలి ఉండదు. తరుగుదల నిల్వను నిర్వహణ మూలధనంగా ఉపయోగించినప్పటికీ, ఫుల్ బెంచ్ ఫార్ములాను వర్తిం పచేయడంలో ముందస్తు చార్జీలుగా మినహాయించాల్సిన మొత్తాన్ని నిర్ణయించే ప్రయోజనాల కోసం దానిపై ఎలాంటి రాబడి అనుమతించబడదని పారిశ్రామిక ట్రిబ్యునల్ అభిప్రాయపడింది. ఈ దృష్టిలో అది స్పష్టంగా తప్పు.

ఈ కోర్టు తీర్పులు అనేకం , పరిశీలనలో ఉన్న సంవత్సరంలో నిర్వహణ మూలధనంగా ఉపయోగించబడిన మిగులులోని ఏదయినా భాగాన్ని సహేతుకమైన రాబడికి అర్హమైనదిగా పరిగణించాలని మరియు అందుబాటులో ఉన్నదానిని నిర్ధారించడంలో ముందస్తు ఛార్జ్ గా

నిర్ధారించబడిన మొత్తాన్ని తీసివేయాలని స్పష్టంగా తెలియజేస్తున్నాము. తరుగుదల నిల్వలకు సంబంధించి ఈ విషయంలో మినహాయింపు ఇవ్వడానికి ఎటువంటి కారణం లేదు.

అయితే, తరుగుదల నిధిలోని ఈ మొత్తం రూ.2,27,000/-(రెండు లక్షల ఇరవై ఏడువేలు) వాస్తవానికి నిర్వహణ మూలధనంగా ఉపయోగించబడిందా అన్నదే మిగిలి ఉన్న ప్రశ్న. ట్రిబ్యునల్ ఈ ప్రశ్నకు పరిగణనలోకి తీసుకోవలసిన అవసరంలేదని భావించింది, ఎందుకంటే ఈ పూర్తి మొత్తాన్ని నిర్వహణ మూలధనంగా ఉపయోగించినప్పటికీ, ఎటువంటి రాబడి అనుమతించబడదు. రికార్డులో ఉన్న సమాచారంపై ఏదైనా మిగులు లేదా దానిలోని ఏదైనా భాగాన్ని నిర్వహణ మూలధనంగా ఉపయోగించినట్లు నిర్ధారణకు రావడం సాధ్యమైతే దానిపై రిటర్న్ గా అనుమతించదగిన మొత్తాన్ని లెక్కించడం మరియు దాని నుండి ట్రిబ్యునల్ మిగులుగా నిర్ధారించిన దానిని తీసివేయడం సరైనదని మేము భావించాము. అయితే, రికార్డును పరిశీలించినప్పుడు, మేము ఆ విధమైన సమాచారాన్ని కనుగొనలేము. మొత్తం మీద మావద్ద ఉన్నది ఏమిటంటే, యజమాని కంపెనీ తన వ్రాతపూర్వక ప్రకటనలో మిగులుపై వడ్డీ ని నిర్వహణ మూలధనంగా రూ.32,000/-(ముప్పై రెండువేలు) రాబడి రేటు 4% గా పేర్కొనబడింది. ఇది తరుగుదల నిల్వ నిర్వహణ మూలధనంగా ఉపయోగించబడిన మిగులులో భాగమని అందులోని చాలా వాటిల్లో ప్రస్తావించబడలేదు. అయితే, రూ. 32,000/-(ముప్పై రెండువేలు) నిర్వహణ మూలధనంగా ఉపయోగించబడిన మిగులు రాబడిగా అనుమతించదగిన మొత్తం గురించిన ఉద్ఘాటన అంతర్లీనంగా ఉందని పేర్కొంది. అది ఆ విధంగా ఉందని భావించినప్పటికీ, తరుగుదల నిధిలోని ఏదైనా భాగాన్ని వాస్తవానికి నిర్వహణ మూలధనంగా ఉపయోగించినట్లు నిరూపించడం కంపెనీ కర్తవ్యంగా మిగిలిపోయింది. తరుగుదల నిధిని కూడా నిర్వహణ మూలధనంగా కూడా ఉపయోగించారనే ఉద్దేశంతో కార్మికులు ఈ ఉద్ఘాటనను సవాలు చేయలేరని మా ముందు సూచించబడింది. అయితే ఈ సూచన తప్పు అన్నది సుస్పష్టం. మేము ఎగ్జిబిట్ యు/1లో కార్మికుల

తరపున సమర్పించిన ఒక స్టేట్ మెంట్ లో అందుబాటులో ఉన్న మిగులు రూ.3,000/-(మూడువేలు) నిర్వహణ మూలధనంపై 2% తగ్గింపు మొత్తంగా చూపబడింది. అనగా , మిగులులో రూ.1,50,000/-(ఒక లక్షా యాభైవేలు) మొత్తాన్ని నిర్వహణ మూలధనంగా ఉపయోగించినట్లు పేర్కొన్నారు. 1957 జులై 12 నాటి ఎగ్జిబిట్ సి/3 లో యజమాని ప్రకటన , "నిర్వహణ మూలధనం (వర్కింగ్ క్యాపిటల్) రూ.32,000/-గా ఉపయోగించబడిన మిగులుపై 4% వడ్డీ" తగ్గింపును చూపుతుంది. ఇదే విధమైన వ్యాజ్యం ఎగ్జిబిట్ సి/4 లో 1957 జూలై 2న యజమాని తరపున దాఖలు చేయబడిన ఒక ప్రత్యామ్నాయ ప్రకటన చేశారు. కార్మికులు అదే తేదీన అనగా 1957 జూలై 12న వారు చేసిన బోనస్ లెక్కలను చూపుతూ ఒక స్టేట్ మెంట్ ను దాఖలు చేశారు. ఇది ఎగ్జిబిట్ యు/3 లో గుర్తు పెట్టబడింది. దీని ప్రకారం, నిర్వహణ మూలధనంపై 4% చొప్పున రాబడి రూ.1 ,66,000/-(ఒక లక్షా అరవై ఆరు వేలు) తగ్గింపుగా అనుమతించబడింది. ఈ విధంగా కార్మికుల ప్రకారం నిర్వహణ మూలధనంగా ఉపయోగించి మిగులు రూ.1 ,66,000/-(ఒక లక్షా అరవై ఆరు వేలు) అయితే యజమాని ప్రకారం ఈ మొత్తం 8 లక్షల కంటే తక్కువ కాదు. తరుగుదల నిధిలో ఏదైన భాగాన్ని పని మిగులుగా ఉపయోగించినట్లు యజమాని దావాను కార్మికులు స్పష్టంగా లేక అంతర్లీనంగా ఏ దశలోనూ అంగీకరించలేదని విశదమవుతోంది.

అయితే , పారిశ్రామిక ట్రిబ్యునల్ ముందు ఉంచబడిన కంపెనీ యొక్క ఆస్తి అప్పుల పట్టీ(బ్యాలెన్స్ షీట్) మొత్తం తరుగుదల నిధి రూ.2 ,27,000/-(రెండు లక్షల ఇరవై ఏడు వేలు) నిర్వహణ మూలధనంగా ఉపయోగించబడింది. ఆస్తి అప్పుల పట్టీ (బ్యాలెన్స్ షీట్) మొత్తం రూ.2 ,27,000/-(రెండు లక్షల ఇరవై ఏడు వేలు) తరుగుదల నిధిగా సూచిస్తోంది. ప్రస్తుదా కేసు ప్రయోజనాల దృష్ట్యా ఇది తరుగుదల నిధిలో ఉన్న అసలు మొత్తంగా ఊహిస్తే , ఈ మొత్తాన్ని నిర్వహణ మూలధనంగా ఉపయోగించినట్లు ఆస్తి అప్పుల పట్టీ (బ్యాలెన్స్ షీట్) రుజువు చేస్తుందా అనేది తదుపరి ప్రశ్న. ఆస్తుల

అప్పుల్ పట్టీ (బ్యాలెన్స్ షీట్ ) తో చేసిన ప్రతిపాదన యొక్క విశ్లేషణ ఈ మొత్తాన్ని నిర్వహణ మూలధనంగా ఉపయోగించలేమని సూచించవచ్చని ఈ కేసు ప్రయోజనాల కోసం మరింతగా ఊహిస్తే , అది తప్ప అలాంటి ముగింపు సాధ్యం కాదన్న విషయం గుర్తుంచుకోవాలి , వివిధ దశల క్రింద ఆస్తి అప్పుల పట్టీ (బ్యాలెన్స్ షీట్ ) లలో చేసిన స్టేట్మెంట్ లు కాకపోతే తప్ప దానిపై ఖచ్చితంగా ఎటువంటి ఆధారాలు లేవు. ఆస్తి అప్పుల పట్టీ (బ్యాలెన్స్ షీట్ ) నివేదించినట్లుగా , నిర్ధిష్ట ప్రతిపాదనలు చేసినట్టుగా సూచించినవే. కేవలం ప్రతిపాదనలు చేసినంత మాత్రాన అవి సరైనవని నిరూపితమైనవిగా భావించలేము.

న్యాయస్థానాలు ఎల్లప్పుడూ అప్రమత్తంగా చూడాల్సిన విలక్షణత అది. అందువల్ల , ఒక వ్యక్తి ఒక నిర్ధిష్ట తేదీన అనారోగ్యంతో ఉన్నట్టుగా నిరూపించబడాలంటే , ఆ తేదీన అతను అనారోగ్యంతో ఉన్నట్టుగా వైద్యుడు ఇచ్చిన సర్టిఫికేట్ దాఖలు చేసినంత మాత్రాన అతను అనారోగ్యంతో ఉన్నట్టుగా చూపించడానికి అది సాక్ష్యంగా అంగీకరించబడదు. సర్టిఫికేట్ లో పేర్కొన్న స్టేట్ మెంటు సరైనదని సంబంధిత వైద్యుడు కోర్టులో అఫిడవిట్ లేదా మౌఖిక వాంగ్మూలం లేదా కొన్ని ఇతర ఆధారాల ద్వారా నిరూపించాలి. కంపెనీలు వాటి కోసం తయారుచేసుకున్న. ఆస్తి అప్పుల పట్టీల (బ్యాలెన్స్ షీట్ విషయంలో మినహాయింపు ఇవ్వడానికి ఎటువంటి కారణం లేదు. చాలా సందర్భాలలో కంపెనీల డైరెక్టర్ లు ఈ ఆస్తుల పట్టీలలో (బ్యాలెన్స్ షీట్లో) చేసిన ప్రతి స్టేట్ మెంటు ను అనుమానించడానికి ఇది ఎటువంటి కారణం కానప్పటికీ , అందులో చేసిన స్టేట్ మెంట్ లు ఎల్లప్పుడూ సరైనవేనని మేము ఊహించలేదు. సంబంధిత మరియు ఆమోదయోగ్యమైన సాక్ష్యాధారాల ద్వారా నిరూపించడానికి సరైన స్టేట్ మెంట్ లను నిర్ధారించే పార్టీ పై భారం ఉంటుంది. మిగులులోని ఏదైన భాగాన్ని వాస్తవానికి నిర్వహణ మూలధనంగా ఉపయోగించినట్లు చూపించడానికి ఆస్తి అప్పుల పట్టీ (బ్యాలెన్స్ షీట్ ) మాత్రమే తోడ్పడదు. వాస్తవానికి మిగులులో ఏ భాగాన్ని నిర్వహణ మూలధనంగా ఉపయోగించారు అనే దానికి ఆస్తి అప్పుల పట్టీ (బ్యాలెన్స్ షీట్ ) ను ప్రమాణంగా తీసుకోవచ్చా అనే అంశాన్ని మేము ఇటీవల ***ఖందేశ్ ఎస్‌పిజి అండ్***

*వివింగ్ మిల్స్ కంపెనీ లిమిటెడ్ వెర్సెస్ ది రాష్ట్రీయ గిర్ని కమ్ గర్ సంఘ్ జిల్లా* (సివిల్ అప్పీలు నెం.257/1958) కేసులో పరిశీలించాము. సుబ్బారావు. జె ఆ కేసులో సూచించినట్టుగా కంపెనీ యొక్క ఆస్తి అప్పుల పట్టీ (బ్యాలెన్స్ షీట్) ను కంపెనీకి చెందిన అధికారులచే తయారు చేయబడుతుందని మరియు మిగులులో ఏ భాగాన్ని నిర్వహణ మూలధనంగా ఉపయోగించారనే నిర్ణయంపై అధికంగా ఆధారపడినప్పుడు సమధర్మం సూత్రాలు ఇంకా న్యాయానికి సంబంధించిన ఒక స్పష్టమైన నిదర్శనం కోసం పట్టుబట్టలని మరియు యజమాని అందించిన వివరాల ఖచ్చితత్వాన్ని ప్రచారం చేయడానికి కార్మికులకు నిజమైన మరియు తగిన అవకాశాన్ని కల్పించాలని కోరుతుంది. ఆ సంధర్భంలో మేము ***ఇండియన్ హుమ్ పైప్ కంపెనీ లిమిటెడ్ వెర్సెస్ దేర్ వర్క్ మెన్***(1959) II T.L.J. 357 కేసులోని ఒక పరిశీలనను కూడా పరిగణించాము. వాస్తవానికి మొత్తాలను నిర్వహణ మూలధనంగా ఉపయోగించారని నిరూపించడానికి ఆస్తి అప్పుల పట్టీ , (బ్యాలెన్స్ షీట్)మంచి నిదర్శనం అనే వాదనపై ఆధార పడిన కేసు అది. ***ఖందేశ్ ఎస్‌పిజి అండ్ వివింగ్ మిల్స్ కేసు*** (పైన పేర్కొనబడినది)లో ఈ పరిశీలన నిర్వహణ మూలధనంగా మిగులును వాస్తవ వినియోగానికి సంబంధించి ఏదైనా అంశాన్ని రుజువు చేయడానికి ఆస్తి అప్పుల పట్టీ (బ్యాలెన్స్ షీట్)మంచి నిదర్శనం అని చట్టాన్ని రూపొందించడానికి ఉద్దేశించబడలేదు. ఆధారభూతమైన పరిశీలనా వాక్యం పేజీ 362లో ఉంది: "అంతే కాకుండా , దీని తరపున ఎటువంటి అభ్యంతరం తెలుపలేదు లేదా అందుకు విరుద్ధంగా ఏది ట్రిబ్యునల్ నమోదు చేయలేదు. "మిగులులో కొంత భాగాన్ని నిర్వహణ మూలధనంగా ఉపయోగించారన్నా వాస్తవాన్ని నిరూపించడానికి ఆస్తి అప్పుల పట్టీ (బ్యాలెన్స్ షీట్) నే మంచి నిదర్శనం అని చట్టపరంగా పేర్కొనాలని భావించినట్లైతే, ఆ విధమైన వ్యాక్యాన్ని జోడించడం అనవసరం. నిర్వహణ మూలధనంగా ఏదైనా మిగులును ఉపయోగించారనే వాస్తవాన్ని నిరూపించడానికి ఆస్తి అప్పుల పట్టీ (బ్యాలెన్స్ షీట్) యోగ్యతకు సంబంధించిన ఈ అంశాన్ని ***మేనేజ్మెంట్ ఆఫ్ ట్రిచినోపోలీ మిల్స్ లిమిటెడ్*** వెర్సెస్ ***నేషనల్ కాటన్ టెక్స్***

***టైల్ మిల్స్ వర్కర్స్ యూనియన్*** (సివిల్ అప్పీలు నెం. 309/1957) లో కూడా మేము పరిగణించాము మరియు ఆస్తి అప్పుల పట్టీ (బ్యాలెన్స్ షీట్) స్వయంగా అటువంటి వాస్తవాన్ని నిరూపించలేదని మరియు చట్ట ప్రకారం అటువంటి ప్రధానమైన మిగులులో కొంత భా గాన్ని నిర్వహణ మూలధనంగా ఉపయోగించడాన్ని యజమాని అఫిడవిట్ లేదా ఇతరత్రా ఇచ్చిన వాంగ్మూలాల ద్వారా నిరూపించబడాలి మరియు ఎదురు పరీక్ష (క్రాసు ఎగ్జామినేషన్ అటువంటి వాంగ్మూలం) యొక్క ఖచ్చితత్వానికి సవాలు చేయడానికి కార్మికులకు అవకాశం ఇచ్చిన తర్వాత మాత్రమే.

తరుగు నిధిలో రూ.2 ,27,000/-(రెండు లక్షల ఇరవై ఏడు వేలు) నిర్వహణ మూలధనంగా ఉపయోగించబడిందని నిర్ధారించడానికి దాఖలైన ఆస్తి అప్పుల పట్టీ (బ్యాలెన్స్ షీట్) సరిపోతుందని యజమాని అప్పీలుదారు వినిపించిన వాదనలను మేము తప్పనిసరిగా తిరస్కరిస్తున్నాము. మేము ఇప్పటికే పేర్కొన్నట్లుగా, నిర్వహణ మూలధనంగా తరుగుదల నిధిలో ఉన్న మొత్తం లేదా అందులో ఏదైనా భాగాన్ని ఉపయోగించడం గురించి ఎటువంటి నిర్ధారణకు రాలేము. ఈ కేసును పారిశ్రామిక ట్రిబ్యునల్ కు తిరిగి పంపవచ్చునని మరియు ఈ అంశంపై తగిన సాక్ష్యాధారాలను సమర్పించేందుకు అప్పీలుదారుకు అవకాశం ఇవ్వాల్సినదిగా అప్పీలుదారు న్యాయవాది చివరకు కోరారు. ఈ సందర్భంలో కేసును తిరిగి వెనక్కు పంపడానికి మాకు ఎలాంటి కారణం కనిపించడం లేదు. తదనుగుణంగా అప్పీలు ఖర్చులతో కొట్టి వేయడమైనది.

**అప్పీలు కొట్టివేయబడింది.**

---